# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ

14 మార్చి 2026


## మోరాల వినోదకు కన్నీరుమున్నీరుగా వీడ్కోలు



**నల్లబెల్లి, మార్చి 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన మోరాల వినోద అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, ప్రజాప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మోరాల వినోద బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోరాల మహేష్ రెడ్డి రుద్రగూడెం మాజీ ఎంపీటీసీ నూటెంకి సూరయ్యల అత్తగా గుర్తింపు పొందారు. వారి మృతదేహానికి బీఆర్ఎస్ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌తో కలిసి ఆమె అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరాల ప్రతాప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మంద సుజాత రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, పార్టీ ప్రధాన కార్యదర్శి మస్నా రవి, మల్లాడి విజేందర్ రెడ్డి, నునావత్ మంగ్యా, నునావత్ దేవా, మల్లాడి సాంబరెడ్డి, తౌటి రెడ్డి రాజిరెడ్డి, ఈర్ల రవి, నందికొండ రామచంద్ర రెడ్డి, అనుముల బుచ్చిరెడ్డి, ఇంగ్లీ రవి, పాకాల దామోదర్ రెడ్డి, గంగారపు వినయ్, అజ్మీర్ రాజు తదితరులు పాల్గొన్నారు. బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మోరాల వినోదకు ఘనంగా నివాళులు అర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామ ప్రజలు ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## అర్వయ్యపల్లిలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామస్తుల డిమాండ్



**నల్లబెల్లి, మార్చి 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం అర్వయ్యపల్లి గ్రామంలో చౌకదారుల దుకాణం (రేషన్ షాప్) ఏర్పాటు చేయాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గ్రామం ఇటీవల కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పడినప్పటికీ ఇప్పటికీ రేషన్ దుకాణం ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్వయ్యపల్లి గ్రామానికి స్వంతంగా రేషన్ షాప్ లేకపోవడంతో గ్రామస్థులు సమీపంలోని రామతీర్థం గ్రామంలోని రేషన్ దుకాణంపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రతి నెలా అక్కడికి వెళ్లి నిత్యావసర సరుకులు తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్థులు తెలిపారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు దూరప్రాంతానికి వెళ్లడం చాలా కష్టసాధ్యంగా మారిందని పేర్కొన్నారు. గ్రామం గ్రామపంచాయతీగా ఏర్పడిన నేపథ్యంలో ప్రభుత్వ సేవలు గ్రామస్థులకు సులభంగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. అర్వయ్యపల్లి గ్రామంలో రేషన్ షాప్ ఏర్పాటు చేస్తే గ్రామ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండటంతో పాటు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందుతాయని వారు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి అర్వయ్యపల్లి గ్రామంలోనే రేషన్ దుకాణం ఏర్పాటు చేసి ప్రజల సమస్యలను,పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పదో తరగతి పరీక్షల నేపథ్యంలో నల్లబెల్లిలో సెక్షన్ 144 అమలు




**నల్లబెల్లి, మార్చి 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగానిర్వహించేందుకు మండలంలోని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. పరీక్షల నిర్వహణకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 (సాధారణంగా సెక్షన్ 144) అమలు చేస్తున్నట్లు నల్లబెల్లి ఎస్సై వి. గోవర్ధన్ తెలిపారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాల సమీపంలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమిగూడటాన్ని నిషేధించారు. అదేవిధంగా ఎటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల నుంచి 500 మీటర్ల పరిధిలో ఉన్న జిరాక్స్ సెంటర్లు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మూసివేయాలని పోలీసుల తరఫున ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి అనుచిత చర్యలు జరగకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిబంధనలను అతిక్రమించి పరీక్షల నిర్వహణకు ఆటంకం కలిగించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. పదో తరగతి పరీక్షలు సజావుగా జరిగేలా విద్యార్థులు, తల్లిదండ్రులు స్థానిక ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

### జెపి నగర్ గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ



**కల్వకుర్తి, మార్చి 13 (నినాదం) :** గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని జెపి నగర్ గురుకుల బాలుర పాఠశాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, ఫుడ్ కమిషన్ సభ్యులు శారద లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంట గదిని, పరిసర ప్రాంతాలు ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆరోగ్యం కొరకు తీసుకుంటున్న చర్యలు వైద్య పరీక్షలు నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. కౌమర దశలో సరైన పౌష్టికాహారం తీసుకుంటేనే భవిష్యత్తులో ఆరోగ్యంగా ఉంటారని తప్పకుండా మెనూ ప్రకారం పౌష్టికార అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాలలో నీటి సౌకర్యం, మరుగుదొడ్లు, వంటగది శుభ్రంగా లేవని అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.

# విద్యార్థులపై దాడి చేసిన గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలి

**జేఎన్టీయూ, గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ కుమ్మక్కై**

**విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు**

**ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు**

**ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరి అరుణ్ కుమార్**







**చేవెళ్ల, మార్చి 13(నినాదం):** విద్యార్థులపై దాడి చేసిన గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలను గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగారి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్లోబల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కంసాలిడేషన్ ఫీజు ఎక్కువ మొత్తంలో వసూలు చేస్తున్నారని జెఎన్టియుకు మెయిల్ ద్వారా కంప్లీట్ చేసారు. జేఎన్టీయూకు కంప్లీట్ కళాశాలపై చేస్తారని కక్ష పెంచుకొని కళాశాల వైస్ ప్రిన్సిపల్ అహ్మద్ జిసన్ ప్యూన్ మల్లేష్ తో కలిసి మిగిలిన అధ్యాపకుల ముందు దాదాపు రెండు గంటలు గదిలో బంధించి కళాశాలకు చెందిన సి ఎస్ యి మూడవ సంవత్సరం విద్యార్థులు మహమ్మద్ సాదిక్ వి క్రితిక్ రెడ్డి హైమత్ అబ్రార్ నితీష్ కుమార్ సంతోష్ మరియు సి ఎస్ డి మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఉదయ్ హాజరత్లపై గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ అహ్మద్ జీషన్ సహాయకుడు మల్లేష్ ఇతర అధ్యాపకుల ముందు విద్యార్థుల ప్రైవేట్ పార్ట్స్ పై దాడులు చేశారని అన్నారు జేఎన్టీయూ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల కుమ్మక్కై విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజ్ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థులపై దాడి చేసిన కళాశాల అధ్యాపకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు అల్లి దేవేందర్, ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ అధ్యక్షులు రేశ్వంత్ పాల్గొన్నారు.

# వీబీజీరామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలి





- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు**

**కల్వకుర్తి, మార్చి13 (నినాదం) :** ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే వీబీజీరామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని తర్నికల్ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను సీపీఎం బృందం శుక్రవారం కలసి కొద్దిసేపు ఉపాధి పనులు చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ వామపక్షాల పోరాటాల ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్ జీ చట్టాన్ని తీసుకురావడం వెనుక పేదలను ఆర్థికంగా మరింత బలహీనపరచడానికి ఆ పథకానికి నిధులు తగ్గించి వ్యవసాయ కూలీలను ఉపాధి హామీ పనులు దూరంగా చేయడానికి చేసిన ఎన్డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలలో ఇదొక భాగమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక, రైతు, కూలీలకు ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వీబీజీరామ్ పథకాన్ని తెచ్చికేంద్రం రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. వీబీజీ రామ్ జీ పథకం రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధాతధంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పనికి వెళ్లే ప్రతి ఒక్కరికి సంవత్సరంలో 200 రోజులు పని దినాలను కల్పించాలని రోజుకూలీ 600 ఇవ్వాలని ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహేష్, ప్రజానాట్యమండలి జిల్లా గౌరవ అధ్యక్షులు జగన్, వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటరత్నం, కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి ఖాదర్ షరీఫ్, ఉపాధ్యక్షులు నారమ్మ, సభ్యులు నవనీత, బాలయ్య, జ్యోతి, కుసుమ, మహేశ్వర్, ధనమ్మ, మహేష్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొండికుంటలో ఫ్రైడే--డ్రైడే కార్యక్రమం నిర్వహణ

- **పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యం**
- **సర్పంచ్ సంధ్య**





**అశ్వాపురం, మార్చి 13 (నినాదం):** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ లో శుక్రవారం నాడు ఫ్రైడే--డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య గ్రామంలోని పలు నివాస గృహాలను సందర్శించి నీటి నిల్వ ట్యాంకులు, ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఇంటి ఆవరణలో మురుగునీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రత పాటించాలని, నీటి నిల్వ ట్యాంకులను ప్రతి శుక్రవారం ఖాళీ చేసి శుభ్రం చేయాలని ఇంటి యజమానులకు సూచించారు. నీటిలో దోమలు గుడ్లు పెట్టకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గ్రామ ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే గ్రామంలోని ఎన్టీఆర్ అభిమానులకు కూడా పరిశుభ్రత పాటిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరించాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్, గ్రామ కార్యదర్శి సంధ్య, ఏఎన్ఎం లలిత కుమారి, అంగన్వాడి టీచర్లు హంసవేణి, సుధ, లత, ఆశ కార్యకర్త కృష్ణవేణి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వారావుపేట నియోజకవర్గంలో సోయం సుడిగాలి పర్యటన



**దమ్మపేట, మార్చి 12(నినాదం):** మండల కేంద్రంలోని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కెవి సత్యనారాయణ రాధ దంపతుల కుమార్తె మోని అక్షిత నవీన్ ల నిశ్చితార్థ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం పాల్గొని కాబోయే నూతన జంటను ఆశీర్వదించారు. అలాగే ముకుందపురం గ్రామంలో వుకే సత్యం సరస్వతి దంపతుల కుమారుడు శ్రీనివాసరావు రాజశ్రీల వివాహానికి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అశ్వరావుపేట మండలంలోని ఉసిర్లగూడేశీ గ్రామంలో వగ్గేల వివాహ మహోత్సవానికి హాజరై నుతన వధువరులను ఆశీర్వదించారు. వినాయకపురం కాలనీ నందు తుంపాటి రమేష్ వాణి దంపతుల కుమార్తెలు ప్రణిత, హర్షితల నూతన వస్త్ర అలంకారణ వేడుక పాల్గొని చిన్నరులను ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు గొడవర్తి వెంకటేశ్వరావు ఇందిరా మనుమడి బారసల కార్యక్రమం కి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు, కొనకళ్ల శ్రీనువాస్ రావు, పానుగంటి లక్ష్మణరావు, మాడి ముత్యాలరావు, తధితరులు పాల్గొన్నారు.



## అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి.. ఉపాధ్యాయరత్న జాతీయ అవార్డు



**పాలేరు, మార్చి 13( నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపరమేధావి గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఉపాధ్యాయ జాతీయ రత్న అవార్డు లభించింది. ఈ యొక్క అవార్డును గుగ్గిళ్ళ దివ్యమూర్తి హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో సుప్రీంకోర్టు అడ్వకేట్ ఈడా,శేషగిరిరావు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ అవార్డును గుగ్గిళ్ళ దివ్యమూర్తికి సావిత్రిబాయి పూలే మెమోరియల్ ఆర్గనైజేషన్ వారు ప్రకటించారు. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అనేకచోట్ల విద్యార్థులకు మోటివేషనల్ క్లాసులు చెబుతున్నందు కు ఈ అవార్డు ఇస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలియజేశారు. తదనంతరం గుగ్గిళ్ళ దివ్యమూర్తి ని ఈడా, శేషగిరిరావు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని మరియు సన్మానం జరగడం సంతోషంగా ఉందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటి వరకు తనకు 69 వార్డులు వచ్చాయని, 125 చోట్ల సన్మానం జరిగిందని గుగ్గిళ్ళ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త బూర సైదారావు గౌడ్, పెనుబల్లి మండలం తుమ్మలపల్లి సర్పంచ్ బుడ్డయ్య, కుక్కల నాగయ్య గౌడ్, శరత్ గౌడ్, తల్లాడ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## అశ్వాపురం ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది శ్రమదానం

### వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే వ్యాధులు దూరం

### డాక్టర్ సంకీర్తన





**అశ్వాపురం, మార్చి 13 (నినాదం):** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం నాడు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్,మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన, వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కలిసి ఆసుపత్రి ఆవరణను శుభ్రపరిచారు. పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ మట్టి సర్దడం, చెత్త కుప్పలను తొలగించడం వంటి పనులు చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని తెలిపారు. ఇంటి చుట్టూ చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని, తాగునీటిని పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు తరచూ కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం అవసరమని వివరించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్ పి లు, ఏ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని శ్రమదానంలో భాగస్వాములయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని వైద్య అధికారులు కోరారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 14 మార్చి 2026

## హిందువుల ప్రయాణాలకు స్వస్తి..
## నిర్మల్ లోనే ఆహ్లాద తీరం"15న నిర్మల్ వండర్లా"



**నిర్మల్ ప్రతినిధి, మార్చి 13.(నినాదం):**
వేసవి కాలం వచ్చిందంటే చాలు.. పరీక్షలు ముగిసిన విద్యార్థులు, సేదతీరాలనుకునే తల్లిదండ్రులు విశాఖపట్నం, హైదరాబాద్ వంటి నగరాల వైపు చూస్తుంటారు. ఎండ వేడిని తట్టుకోవడానికి, పిల్లలతో కాస్త సమయం గడపడానికి వందల కిలోమీటర్ల ప్రయాణం చేసి అక్కడి వాటర్ పార్కులకు వెళ్లడం ఏటా పరిపాటిగా మారింది. అయితే, మన నిర్మల్ ప్రజలకు ఆ ప్రయాణ భారంతో పాటు ఖర్చును తగ్గించాలనే సంకల్పంతో కొందరు మిత్రులు కలిసి అడుగు వేశారు. మన ఊరిపై ఉన్న ప్రేమను చాటుతూ, నిర్మల్ పట్టణ శివారులో సుమారు ఆరు ఎకరాల భారీ విస్తీర్ణంలో 'నిర్మల్ వండర్లా'ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్మల్ పేరు మారుమోగేలా, అన్ని రకాల అత్యాధునిక హంగులతో, పూర్తిస్థాయి భద్రతా ప్రమాణాలతో ఈ వాటర్ పార్కును ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం నుండి పొందుపరచాల్సిన అన్ని రకాల అనుమతులు, ధృవీకరణ పత్రాలు ఇప్పటికే తీసుకున్నామని వారు స్పష్టం చేశారు. నిర్మల్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ఈనెల 15వ తేదీన ప్రారంభించనున్నట్లు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, నూకల గురు ప్రసాద్, గంగిశెట్టి ప్రవీణ్ కుమార్, ఆర్కిటెక్ట్ జాదవ్, మార్కెటింగ్ మేనేజర్ డాక్టర్ కత్తి కిరణ్, హరి హర ఈవెంట్ సాయి, డైరెక్టర్ ఆడిచర్ల రాజు, హరికృష్ణ సాడిగే లు తెలిపారు.

## బైంసాలో కలుషిత తాగునీటి సమస్యలపై
## కలెక్టర్ కఠిన ఆదేశాలు



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) మార్చి 13.(నినాదం):**
రమజాన్ మాసం, రానున్న ఈద్ ఉల్ ఫితర్, ఉగాది పండుగలను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో కలుషిత తాగునీటి పై వస్తున్న నిరంతర ఫిర్యాదులను గమనించి భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోల దత్తు, వైస్ చైర్మన్ మిర్జా ఇద్రిస్ బేగ్ మిషన్ భగీరథపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.దీనిపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెంటనే స్పందిస్తూ మిషన్ భగీరథ అధికారులకు కఠిన హెచ్చరిక జారీ చేసి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు భైంసా మిషన్ భగీరథ అధికారులు వెంటనే శుభ్రపరిచే, మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి కలుషిత నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా భైంసా మున్సిపల్ కమిషనర్ వై. నవీన్, కౌన్సిలర్ దిలీప్, మున్సిపాలిటీకి చెందిన ఇతర సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పదవ తరగతిపరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**కాగజ్‌నగర్,మార్చి 13 నినాదం :**
పదవ తరగతి వార్షిక పరీక్షల కోసం కాగజ్‌నగర్ మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైనవాతావరణంలో పరీక్షలు రాసేలా తగిన చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ విద్యా సంవత్సరం మండల పరిధిలో మొత్తం1596 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులు భారీ ఏర్పాట్లు చేశామని పరీక్షా కేంద్రాలు మొత్తం 8 కేంద్రాలను ఏర్పాటు చేశారు పర్యవేక్షణ కోసం 8 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 8 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు మరియు 96 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.ఎండల తీవ్రతను మరియు విద్యార్థుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరీక్షా కేంద్రాలలో అన్ని రకాల వసతులు కల్పించారు. ప్రతి కేంద్రంలో త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, సరైన ఫర్నిచర్ మరుగుదొడ్లు సదుపాయం ఉండేలా చర్యలు తీసుకున్నట్లు ఎంఈఓ వివరించారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

**ముఖ్యంగా సమయ నియమ నిబంధనలు**
పరీక్షల సమయం నిబంధనలవిషయంలో విద్యార్థులు తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలిపారు. పరీక్షా సమయం మార్చి 14 నుండి ఏప్రిల్ 13 వరకు ప్రతిరోజూ ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందిఅన్నారు విద్యార్థులందరూ ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలిఅన్నారు ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. కేవలం 5 నిమిషాల వెసులుబాటు మాత్రమే ఉంటుంది. 9:35 గంటల తర్వాత వచ్చే విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించబోరని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను జాగ్రత్తగా చూసుకోవాలి. చివరి నిమిషంలో కంగారు పడకుండా ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలి తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో పరీక్షా కేంద్రాలకు పంపేలా బాధ్యత తీసుకోవాలి. అని ఎంఈఓ ప్రభాకర్ కోరారు

## లారీ బోల్తా... తప్పిన పెను ప్రమాదం

**భీమదేవరపల్లి, మార్చి 13 (నినాదం):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున లారీ బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. గ్రామం వద్ద ఎల్కతుర్తిసిద్దిపేట జాతీయ రహదారిపై ఉదయం సుమారు 5 గంటల సమయంలో లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డుకి పక్కకు బోల్తా పడింది. అదుపుతప్పిన లారీ గ్రామానికి చెందిన ఎర్రబొజ్జు శ్రీనివాస్ ఇంటి గోడకు ఆనుకుని పడింది.

## వనపర్తి జిల్లాల్లో ఎల్‌పిజి సిలిండర్లకు
# ఎలాంటి కొరత లేదు

**గృహావసరాలకు విద్యాలయాలకు ఆసుపత్రులకు ఎల్.పి.జి సరఫరాలో లోటు రానివ్వం**

**జిల్లాలో సాగు తాగునీటి సమస్య లేదు.. పంటలు చేతికి వచ్చే వరకు సమస్య లేకుండా చర్యలు**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**




**వనపర్తి ప్రతినిధి, మార్చి 13 (నినాదం):** జిల్లాలోని గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు అవసరమైన ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, అవసరమైన మేరకు సరఫరా చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.శుక్రవారం ఎల్.పి.జి సరఫరా, వ్యవసాయ పంటలకు సాగు నీరు, తాగు నీరు, విద్యుత్ కు సంబంధించి రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని సమీక్ష నిర్వహించారు.ఎఇరాన్ పై యుద్ధం, హర్మూజ్ గుండా రావాల్సిన చమురు నౌకలు ఆగిపోవడం వంటి సమస్యల వల్ల ఎల్.పి.జి సిలిండర్ల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో గృహావసరాలకు, విద్యాలయాలకు, ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలెండర్ల సమస్య ఉత్పన్నం కాకుండా చూసుకునేందుకు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి సమన్వయంతో పనిచేస్తూ తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను సూచించారు. జిల్లాలలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిలిండర్ల వినియోగం, సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహావసరాలకు వాడే సిలిండర్లు బ్లాక్ మార్కెట్ కు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, కమర్షియల్ వినియోగాలకు డొమెస్టిక్ సిలిండర్లు వాడకుండా ఎప్పటికప్పుడు పోలీస్ శాఖ ద్వారా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఇరిగేషన్ పై సమీక్షిస్తూ రబీ పంటలు కోతలు పూర్తి అయ్యే వరకు రైతులకు సాగు నీటి సమస్య అదేవిధంగా వేసవిలో ప్రజలకు తాగు నీటి సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సాగు తాగునీటికి సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

బోరు బావులపై ఆధారపడిన రైతులకు విద్యుత్ సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రైతులు కేవలం వరి పంట సాగు మాత్రమే చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్లను సూచించారు. ముఖ్యంగా పామాయిల్ పంటల సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ప్రస్తుతం వనపర్తి జిల్లాలో గృహావసరాలకు వినియోగించే ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేదని, గృహావసరాలకు, విద్యాలయాలకు, వైద్య ఆసుపత్రులకు ఎల్.పి.జి సిలిండర్ల సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎల్.పి.జి.15 రోజులకు బదులు 25 రోజులకు సిలిండర్ బుక్ చేసుకునే విధంగా అవకాశం కల్పించడం జరిగిందని, తప్ప ఎక్కడ సమస్య లేదని తెలిపారు. రబీ సీజన్ కు సంబంధించి త్వరలో కోతలు ప్రారంభం అవుతాయని అప్పటి వరకు సాగు నీటికి ఎక్కడ సమస్యలు లేవన్నారు. తాగు నీటికి సైతం సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి ముందస్తుగానే గోదాములు చూసుకోవడం, అవసరం మేరకు గన్ని బ్యాగులు సమకూర్చుకోవడం వంటి వాటిపై దృష్టి సారిస్తామని వెల్లడించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి, ఇరిగేషన్ సి.ఈ నాగేందర్, ఎస్.ఈ. చంద్రశేఖర్, ఈఈ కేశవ రావు, సివిల్ సప్లై అధికారి కాశి విశ్వనాథ్, ఆర్డీఓ సుబ్రమణ్యం, వ్యవసాయ అధికారి ఆంజనేయులు, హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్, మిషన్ భగీరథ ఈఈ యండి. అంజాద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి

**డోర్నకల్ /మరిపెడ మార్చి 13(నినాదం):**
ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని భూక్యా మాంగిని శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం మరిపెడ మండలం భూక్యా తండా గ్రామ పంచాయతీలో కార్యదర్శి యామిని అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని,అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పాటుపడతానని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య టిక్య, వార్డ్ మెంబర్లు కాంతి,సునీత, కిషన్,నరేష్,కవిత,ధర్మ,ఇస్లావత్ కైలా,మాజీ సర్పంచ్ సేవ్యా నాయక్,



డీలర్ కిషన్, తిరుపతి, రవి, హన్మ, లక్పతి,వెంకట్ రామ్,గ్రామ సిబ్బందులు బోడి,గణేష, రమేష్,తదితరులు ఉన్నారు..

## సిర్పూర్ రేంజ్‌లో వన్య ప్రాణుల సంరక్షణ పై మీడియా వర్క్‌షాప్

**-డీఎఫ్ఓ నీరజ్ తిబ్రివాల్**

**కాగజ్ నగర్ మార్చి 13 నినాదం :**
వన్యప్రాణుల సంరక్షణ వాటి ఆవాసాల పునరుద్ధరణపై అటవీశాఖ ప్రత్యేక దృష్టి సారించింది కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి డి ఎఫ్ ఓ నీరజ్ తీబ్రావాల్ నేతృత్వంలో సిర్పూర్ రేంజ్ లోని ఇటిక్యాల పహాడ్ అటవీ ప్రాంతంలో మీడియా ప్రతినిధులకు అవగాహన సదస్సు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడవిలోని మూగజీవాల కోసం తీసుకుంటున్న రక్షణ చర్యలను ఆయన వివరించారు ఎండలు మండుతున్న నేపథ్యంలో అడవిలోని వాగులు, వంకలు ఎండిపోకుండా వన్యప్రాణుల దాహం తీర్చడమే లక్ష్యంగా అటవీశాఖ సోలార్ బోర్లను ఏర్పాటు చేసింది కరెంట్ సౌకర్యం లేని దట్టమైన అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ద్వారా మోటార్లు నడిపిస్తూ వన్యప్రాణుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన గుంతలలో నిరంతరం నీరు ఉండేలా చర్యలు చేపట్టారు. ఆవాసాల పునరుద్ధరణ కోసం జంతువులకు ఆహారం, రక్షణ లభించేలా అటవీ ఆవాసాలను సహజ పద్ధతిలో అభివృద్ధి చేస్తున్నట్లు డి ఎఫ్ ఓ తెలిపారు వన్యప్రాణుల



కదలికలను గమనిస్తూ, వేటగాళ్ల బారి నుండి వాటిని రక్షించేందుకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతోందని పేర్కొన్నార వేసవిలో వన్యప్రాణులు నీటి కోసం జనావాసాల్లోకి రాకుండా అడవిలోనే అన్ని వసతులు కల్పించడం ద్వారా అటు జంతువులను, ఇటు ప్రజలను రక్షించవచ్చని ఈ కార్యక్రమంలో అధికారులు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బెజ్జూర్ రేంజ్ అధికారులు శ్రావణ్ సెక్షన్ అధికారి మోహన్ రావు అనిల్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు

## రూ.72 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**నిర్మల్ ప్రతినిధి, మార్చి 13.(నినాదం):**
నిర్మల్ రూరల్ మండలం రత్నాపూర్ కాండ్లీ గ్రామంలో రూ.20 లక్షలతో రెండు ూ.ఎ.+ (ూ) భవనాల నిర్మాణానికి, రూ. 20 లక్షలతో రెండు ూ.ఎ.+ (ూ) వర్కింగ్ షెడ్ ల నిర్మాణానికి, రూ.12 లక్షలతో అంగన్వాడీ భవన నిర్మాణానికి, 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో సాగు నీరు, త్రాగు నీరు, కరెంట్, తో పాటు గ్రామ ప్రజల ఇతర సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జమాల్,గ్రామ సర్పంచ్ హరీష్, సర్పంచ్ లు శ్రీనివాస్, సాయిరెడ్డి, నరేందర్, నాయకులు గంగారెడ్డి,అనిల్, పట్టణ కౌన్సిలర్ల తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట

**మంచిర్యాల, మార్చి 13 (నినాదం):**
సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జిఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో పంప్ సెక్షన్ కి సంబందించిన సుమారుగా రూ. 9.5 లక్షల వ్యయంతో ఎస్ఆర్పి ఓసి లో పంపుల మరమ్మతుల కోసం కోసం, వర్క్ షాప్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త వర్క్ షెడ్ భవనం నిర్మాణం పంప్ సెక్షన్ ఉద్యోగులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలియజేశారు. మెరుగైన సేవలందించి ఉత్పత్తి లక్ష్యాన్ని ఛేదించడానికి ఎంతగానో సహయపడుతుందని అన్నారు. అలాగే ఉద్యోగులు సమర్ధవంతంగా పనిచేసి రక్షణతో కూడిన ఉత్పత్తి ని సాదించలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు ,గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి భాజీ సైదా గారు, మేనేజర్ శ్రీనివాస్ అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టింపు లేని మున్సిపల్ సిబ్బంది

**-మానవత్వం చాటుకున్న వైస్ చైర్మన్ వినయ్**



**చెన్నూర్ మార్చి 13(నినాదం):** చెన్నూర్ మున్సిపాలిటీలో అధికారుల పనితీరుపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే చెన్నూరు మున్సిపాలిటీలోనీ 6 వార్డులో అమృత్ స్కీం ఇంటింటా నల్లల కొరకు గుంత తవ్వి సుమారు 20 రోజులు అవుతున్న ఆ గుంతను పూడ్చకుండా అధికారులు మరియు సదరు కాంట్రాక్టర్ మున్సిపల్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో వార్డ్ ప్రజలు సమస్యను సామాజిక మధ్య మాల్లో ఫోటోలు పెట్టి హల్చల్ చేయడంతో విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, వెంటనే స్పందించి చైర్మన్ పెద్దింటి పద్మ ఆదేశాలతో స్వయంగా పూడ్చి మానవత్వం చాటుకున్నాడు. ఒక పదవిలో ఉన్న వైస్ చైర్మన్ స్వయంగా తానే పారా,తట్ట పట్టుకుని గుంతను పూడ్చడంతో వార్డ్ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎటువంటి రాజకీయ అనుభవం లేని వినయ్ కుమార్ ను వివేక్ వెంకటస్వామి ఎంతో నమ్మకంతో వైస్ చైర్మన్ చేయడంతో ప్రజలకు ఎల్లవేళలా సేవలు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ప్రజల మన్ననలు పొందారు వార్డువాసులు వైస్ చైర్మన్ వినయ్ పై ప్రశంసలు కురిపించారు.....

## డంపింగ్ యార్డ్ కు అనుమతులు ఇవ్వద్దు

**-మున్సిపల్ చైర్మన్ కు సిరసపల్లి వాసుల విజ్ఞప్తి**



**జమ్మికుంట, మార్చి 13 (నినాదం):**
హుజురాబాద్ మండలంలోని సిరసపల్లి కొత్తపల్లి గ్రామాల సమీపాన ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్ కు అనుమతులు ఇవ్వద్దని ఆ గ్రామాల ప్రజలు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ రెంటాల సుహాసిని కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా మడికొండలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ ను అక్కడ ప్రజల వ్యతిరేకతను గమనించి హుజురాబాద్ ప్రక్కన నెలకొల్పాలని ప్రభుత్వం తెరపైకి తెచ్చిందని అప్పటి ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకొచ్చి టెండర్లకు ఆహ్వానిస్తున్నారని సమాచారం రావడంతో అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయొద్దని పాలకవర్గం తీర్మానం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే హుజురాబాద్ లోని చుట్టుపక్కల గ్రామాలు రైతులు ప్రజలు వ్యవసాయ భూములు అన్ని రకాల రోగాలు ప్రబలించే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ప్రజలకు తీవ్రంగా నష్టం జరిగే ప్రమాదాలు ఏర్పడతాయని హుజరాబాద్ ప్రాంతం ఎడారిగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. ఇట్టి ప్రయత్నాన్ని ప్రభుత్వం విరమించుకోవాలంటే మున్సిపల్ పాలకమండలి డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి నివేదిక పంపించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోప్రజా సంఘాల నాయకులు పల్కల ఈశ్వర్ రెడ్డి వేల్పుల రత్నం గూడూరు స్వామి రెడ్డి మచ్చ సమిరెడ్డి తునికి సమ్మయ్య మట్టెడ ప్రకాష్ సహదేవ్ భద్రయ్య బిక్షపతి సతీష్ స్వామి వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.